

# యమున :::

శ్రీ నరసింహారావు.

యమున- యమునా నదీమతల్లి వలె స్వచ్ఛత పవిత్రతా కలిగినటువంటి యమున, కిన్నెర కంఠాన్ని మరపించు స్వరంతో పాడుతూ వుంటే, దోనంట పోయే వారందరూ ఒడలు మరిచి నిలువబడి పోయేవారు. యమున సామాన్య గృహస్థుల బాలిక. ధనపిశాచం వారిని పట్టుకొని పీడిస్తూ వుండేది. విజయునకు యమునను చూచిన నాటినుండి అతని హృదయంలో యమున భవిష్యత్తు ఒక దీర్ఘ సమస్యయి బాధిస్తుండేది. యమునను—తను చూచే సరికల్లా చిరునవ్వుతో మోమెత్తి "విజయా" అని పల్కరించు యమునను తలిదండ్రులే నిర్భాగ్యునకిచ్చి పెండ్లి చేతురేమో యన్న విచారం పట్టుకుంది. ప్రపంచం నీచంగా అర్థం చేసుకునే వివాహం అంటే అతనికి భయమేసేది. సగం రాత్రి వేళ యమున కలలోనికి వచ్చిందంటే లేచి ఆమె గురించి దీర్ఘంగా విచారంగా ఆలోచిస్తుండేవాడు. యమున కిన్నెర కంఠంతో పాడుతూ వుంటే యీ ప్రపంచమే మరచి దీర్ఘ సమాధిలో మునిగేవాడు. కాలం ఎప్పుడూ ఒక్క తీరుగా వుండదు. యమున నొక ముదుసలికిచ్చి వివాహము చేయ నిశ్చయమయినది. దీనితో విజయునకు కోపమూ హృదయంలో ఆందోళనా ఎక్కువ యయినది.—

నీలాటిరేవువద్ద సాయం సమయాన్ని విజయుడు కూర్చుని యమున భవిష్యత్తాలోచిస్తున్నాడు. మధ్య మధ్య అతని కనుకొలకులనుండి బిందువులు రాల్తున్నయి.

చేత్తో బిందె పట్టుకొని యమున అలా ప్రక్కనుంచి నీళ్ళ కెళుతోంది. విజయుడు పలకరిద్దామని లేచేడు- ఎప్పుడూ లేని సిగ్గూ భయమూ ఆమె నావరించినయి. తలవంచుకొని వెళిపోతోంది. విజయుడు లేచి తలొంచుకొని ఆలోచిస్తున్నాడు. "యమునా!" అని అప్రయత్నంగా పిలిచేడు. వంచినతల మెల్లగా ఎత్తి విజయుని చూచింది. ఒకరినొకరు చూచుకొని అలా నిలబడి పోయేరు- యమున కప్రయత్నంగా ఏడుపొచ్చింది. వెక్కి వెక్కి ఏడుస్తూ "విధి" అని మెల్లిగా పలికింది.

"యమున! నిన్ను యీ క్రూర మయ సంఘం నీచంగా అర్థం చేసుకుంది. యీ రాక్షస సంఘం మనల నను మానంతో చూచినా వోరుస్తా, కాని నిన్ను ఆ వయోవృద్ధునకిచ్చి పెండ్లి! యమున! యీ నరక కూపంలోంచి బయట పడలేవూ!

"తలిదండ్రాదు లాజ్ఞ! దాన్ని తిరస్కరించడానికి శక్తి చాలద"ంది, యమున కన్నీళ్లొదులుతూ. విజయం తలొంచుకొని కాలి బొటనవ్రేలితో నేలనుగీస్తూ నిలువబడి పోయేడు—యమున ఎప్పుడు వెళిపోయిందో అతనికి తెలీదు.

యథావిధిగా వివాహం జరిగిపోయింది. యమున యిపుడు కన్యగాదు—సంసారం చేస్తున్న ప్రౌఢ. యమునకు వివాహం అయినదగ్గరనుంచీ విజయుడు పిచ్చివానిలా అయిపోయేడు- యమునతో నిప్పుడు మాట్లాడ్డానికధికారం లేదు. పరాయివాడు సోదరిని భావించి ప్రేమించినా యీప్రపంచం నీచంగా అర్థం చేసుకుంటుంది. అయినా విజయుడు వూరుకో లేకపోయేడు. సాహసించేడు. ఆ మహా పట్టణంలో యమున యిల్లు కనుక్కుందామని తిరుగుతున్నాడు. విధి—ప్రకృతి శతాయుష్మునిగా భావించింది—ప్రక్కకు తప్పుకోడంలో మోటారు క్రిందబడి మరణించేడు.

యమున ఆరోజున మృత్యుద్వార మయిందాతనికి. శవం చుట్టూ పదిమందీ మూగేరు. యమున డాబా మీదనుంచి యీ దృశ్యం చూస్తోంది. అయితే ఎవరో తెలియదామెకు. కొంతసేపటికి శవాన్ని తీసుకుపోయేరు అనాథ మృతకళేబరం-తిరిగొచ్చిన భర్తను ప్రశ్నించింది ఎవరని? "ఎవడో విజయుడట, ఫలాని గ్రామం అని జవాబొచ్చింది."

యమునకు ముచ్చెమ్మటలు పోసినయి. పిచ్చిదానివలె అయిపోయింది. భర్త మొగం కేసి చూస్తూ "విజయం" అంది. పిచ్చిదానిలా శ్మశానం వేపు పరుగెత్తడం ప్రారంభించింది. ఎందరాపినా ఆగలేదు. శ్మశానం —జాతిమత భేదాలు—

స్వరూపమయిన—అర్థం
దృశ్యం— శ్మశానం —
అగ్నికి ఆహుతవుతున్నా
బోసుకొని, విజయుని వే

